

## బిడ్డకు మమ్మీ అయినా తగ్గేదేలే..

ఒక బిడ్డకు మమ్మీ అయినా కానీ ఆలియా తగ్గేదేలే అంటూ చెలరేగిపోతోంది. ఈ బ్యూటీ ఇటీవల వరుస ఫోటోషూట్లను ఇన్ స్టాలో షేర్ చేస్తూ అంతకంతకు వేడి పెంచేస్తోంది. తన కుమారుడు రాహా కోసం ఎంతగానో తపించిపోయే ఆలియా భట్ తన కెరీర్ పైనా అంతే ఎక్కువగా ఫోకస్ చేస్తోంది. భర్త రణబీర్‌తో కలిసి తదుపరి సంజయ్ లీలా భన్సాలీ %-%లవ్ అండ్ వార్%-% చిత్రంలో నటించేందుకు ఆలియా ప్రిపేరవుతోంది. ఇంతలోనే వరుస ఫోటోషూట్లతో చెలరేగుతోంది. తాజాగా ఆలియా డెనిమ్ లుక్ మతులు చెడగొట్టింది. ఆలియా అలా డీప్ బ్లూ కలర్ డెనిమ్ ఫ్రాక్ ధరించి కిల్లర్ లుక్ తో కట్టి పడేసింది. ఇది భుజాలను కవర్ చేయని స్లీవ్ లెస్ ఫ్రాక్ .. థై సొగసులను ఎలివేట్ చేస్తోంది. దీంతో ఇప్పుడు ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఆలియా ఇటీవల సోషల్ మీడియాల్లో తన బ్రాండ్లను విస్తృతంగా ప్రచారం చేస్తోంది. అలాగే ముంబైలో నిర్మిస్తున్న తన కలల సౌధం అయిన భారీ గృహం పనులు ఎంతవరకూ వచ్చాయో భర్తతో కలిసి పరిశీలిస్తోంది. త్వరలోనే ఈ ఇంటిలోకి అడుగుపెట్టనుంది. ఆసక్తికరంగా ఈ ఇంటిని ఇప్పటికే తన కుమార్తె రాహాకు రణబీర్ కనుకగా ఇచ్చిన సంగతి తెలిసిందే. అలియా త్వరలో వేదంగ్ రైనా నటించిన %-%జిగ్రా%-% చిత్రంలో కనిపించనుంది. కరణ్ జోహార్‌తో కలిసి ఆలియా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇది సెప్టెంబర్ 27న థియేటర్లలో విడుదల కానుంది. ప్రియాంక చోప్రా, కత్రినా కైఫ్‌లతో కలిసి ఫర్హాన్ అక్తర్ యొక్క జీ లే జరాలో కూడా అలియా నటించాల్సి ఉంది. ఈ సినిమా ఆగిపోలేదని ఇటీవల ప్రియాంక చోప్రా కన్ఫామ్ చేసింది. తన భర్త, రణబీర్ కపూర్ - విక్కీ కౌశల్‌తో కలిసి సంజయ్ లీలా భన్సాలీ %-%లవ్ అండ్ వార్%-%లో నటించనుంది. ఇవే కాకుండా %=ఖీ% స్పై యూనివర్స్‌లో ఒక యాక్షన్ చిత్రంలోను నటించనుంది.

## కాజల్.. బ్యాక్ టూ బ్యాక్ డబుల్ ట్రీట్



సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ చివరిగా భగవంత్ కేసరి మూవీలో బాలయ్యకి జోడీగా నటించింది. అయితే ఆ సినిమాలో కాజల్ అగర్వాల్ పెద్దగా ప్రాధాన్యత లేని పాత్రలో కనిపించింది. కానీ ఈ ఏడాది మాత్రం అభిమానులకి కాజల్ అగర్వాల్ ఏకంగా డబుల్ ట్రీట్ ఇవ్వబోతోంది. ఆమె లీడ్ రోల్ లో నటించిన సత్యభామ మూవీ జూన్ 7న థియేటర్స్ లోకి రాబోతోంది.

ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా కనిపిస్తోంది. ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ జోనర్ లో ఈ మూవీ ఉ ఒడబోతోందని ట్రైలర్ బట్టి అర్ధమవుతోంది. సత్యభామ మూవీ ప్రమోషన్స్ ని కాజల్ అగర్వాల్ చాలా అగ్రెసివ్ గా చేస్తోంది. ఇప్పటికే చాలా ఇంటర్వ్యూలు మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఇచ్చింది. ట్రైలర్ ని ఏకంగా బాలకృష్ణ చేతుల మీదుగా రిలీజ్ చేశారు.

కాజల్ అగర్వాల్ రిక్వస్ట్ తోనే బాలయ్య, అనిల్ రావిపూడి సత్యభామ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ లో పాల్గొని ఆమెకి విషెస్ చెప్పారు. ఇదిలా ఉంటే సత్యభామ మూవీ ట్రైలర్ ప్రామిసింగ్ ప్రేక్షకులని ఆకట్టుకుంటోంది. కాజల్ అగర్వాల్ ఈ సినిమాలో యాక్షన్ సీక్వెన్స్ కూడా చేసింది. దీంతో సినిమాపై అంచనాలు నెలకొని ఉన్నాయి. సత్యభామతో సోలోగా హిట్ కొట్టాలనే టార్గెట్ తో కాజల్ అగర్వాల్ ఉంది. సత్యభామ తర్వాత మరో మూవీ కూడా కాజల్ అగర్వాల్ నుంచి రానుంది. అది భారతీయుడు 2. ఈ చిత్రంలో జులై 12న పాన్ ఇండియా లెవల్ లో థియేటర్స్ లోకి రాబోతోంది. భారతీయుడు 2 చిత్రంలో ఆమె పాత్ర చాలా పవర్ ఫుల్ గా ఉండబోతోందని తెలుస్తోంది. శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.

## బికినీలో తెలుగమ్మాయి..



టాలీవుడ్‌లో తమ ప్రతిభను నిరూపించుకుంటూ మెరిసిపోతున్న ఎంతో మంది తెలుగు నటీమణుల మధ్య, వైజాగ్ బ్యూటీ జ్ఞానేశ్వరి కాండ్రేగుల ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. మోడల్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించిన ఆమె, షార్ట్ ఫిల్మ్‌ల ద్వారా మంచి గుర్తింపును పొందారు. పెళ్లి చూపులు షోతో ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. ఈ షోలో ఆమె విజయం సాధించి, తనను ప్రూవ్ చేసుకున్నారు. జ్ఞానేశ్వరి కెరీర్‌లో పెళ్లి చూపులు షో ముఖ్యమైన మలుపుగా నిలిచింది. ఆ తర్వాత ఆమెకు వరుసగా సినిమాల్లో అవకాశాలు కల్పించాయి. మిస్టర్ అండ్ మిస్ మూవీలో హీరోయిన్‌గా నటించి, నీ జతగా, మాయలో, చక్రవ్యూహం వంటి సినిమాలలో మంచి పాత్రలను పోషించారు. రీసెంట్ గా వచ్చిన మంత్ ఆఫ్ మధు చిత్రంలో కీలక పాత్రలో మెప్పించారు. నాగచైతన్య దూత వెబ్ సిరీస్‌లో తన అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సినిమాలు, వెబ్ సిరీసులతో ఎంత బిజీగా ఉన్నా, జ్ఞానేశ్వరి సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్‌కు సంబంధించిన విషయాలను అభిమానులతో పంచుకుంటున్నారు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలను పంచుకుంటూ, తన ఫాలోయింగ్‌ను పెంచుకుంటున్నారు. ఇటీవల, బికినీతో పాటు పొట్టి డ్రెస్సుల్లో ఫోటోషూట్ చేసి, కుర్రకారును మంత్రముగ్ధులను చేశారు. సముద్రం తీరంలో అమ్మడు స్విమ్ చేస్తున్న ఫొటో సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. ఆ ఫోటోలతో సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది జ్ఞానేశ్వరి. ప్రస్తుతం వెకేషన్‌లో ఉంటూ, టూ పీస్ బికినీతో హీట్ పెంచేస్తోంది. అలాగే అందమైన ఒక క్యాప్షన్ ఇచ్చారు. ఈ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతున్నాయి. జ్ఞానేశ్వరి గ్లామర్ షోకు నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఫోటోలకు లైకుల వర్షం కురిపిస్తూ, కామెంట్ బాక్స్ నింపేస్తున్నారు. బికినీలో జ్ఞానేశ్వరి అందాలు అదుర్స్ అంటూ ప్రశంసిస్తున్నారు. ఆమె గ్లామరస్ ఫోటోలకు ఫ్లాట్ అవ్వకుండా ఎవరు ఉండగలరు అని ప్రశ్నిస్తున్నారు. జ్ఞానేశ్వరి భవిష్యత్తులో టాలీవుడ్‌లో మరింత విజయవంతమైన అవకాశాలు అందుకోవాలి అని ఆమె ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com